# అనుపురంలో 'అరైవ్ అలైవ్' సదస్సు: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**- గ్రామ రక్షణ కమిటీ ఏర్పాటు: ట్రాఫిక్ నిబంధనలపై గ్రామస్తుల ప్రతిజ్ఞ**

**వాల్మెట్ ప్రాణ రక్షణ కవచం: అవగాహన సదస్సులో పట్టణ సీఐ వీర ప్రసాద్**

**-రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి: సర్పంచ్ రాజేశ్వరి**




**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 13**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ వీర ప్రసాద్ హాజరై వాహనదారులు పాటించాల్సిన భద్రతా నియమాలపై దిశానిర్దేశం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్ ధరించాలని, కేవలం జరిమానాల కోసం కాకుండా ప్రాణ రక్షణ కోసం దీనిని వాడాలని ఈ సందర్భంగా చర్చించారు. అతివేగం మృత్యుపాశమని, మలుపుల వద్ద మరియు పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.?ఈ సదస్సులో ట్రాఫిక్ సీఐ మోడం సురేష్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు పాల్గొని ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు గుర్తులపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ శేర్ల రాజేశ్వరి మల్లేశం ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతను వివరిస్తూ గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 'గ్రామ రక్షణ కమిటీ'ని ఏర్పాటు చేశారు. అనంతరం హాజరైన గ్రామస్తులందరితో ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో యువత, గ్రామస్తులు పాల్గొన్నారు. 'అరైవ్ అలైవ్' అంటే ప్రాణాలతో సురక్షితంగా గమ్యం చేరడమని, ప్రతి పౌరుడు రోడ్డు భద్రతను ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఈ సదస్సు వేదికగా పిలుపునిచ్చారు.

# విషపు పురుగు కాటుకు వ్యక్తి మృతి



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 13ప్రజా దివాస్** స్నానం చేయుటకు వేడి నీళ్లు పెట్టేందుకు కట్టెలు తెస్తుండగా ఏదో గుర్తు తెలియని విషపు పురుగు కుట్టి మరణించిన సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో చోటుచేసుక ుంది. పందిళ్ళ గ్రామానికి చెందిన పట్నం లెనిన్ (42)కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు ఎప్పటిలాగే కూలి పనికి పోయి వచ్చి సాయంత్రం స్నానం చేయుటకు వేడి నీళ్లు పెట్టేందుకు కట్టెలు తెస్తుండగా ఏదో విషపు పురుగు కుట్టిందని తన భార్య వనిత అక్క రత్తాలుకు విషయం చెప్పాడు వారు చూసేసరికి కాలు మూడు వేళ్లకు రక్తం కారుతుండటంతో వెంటనే కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు పంపారు అక్కడ పరీక్షించిన వైద్యులు లెనిన్ మృతి చెందాడని నిర్ధారించారు కాగా మృతుని పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లోనే మార్చురీలో పెట్టి పంచనామా నిర్వహించారు మృతుని భార్య వనిత ఫిర్యాదు మేరకు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేశారు కాగా పందిళ్ళ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి చేతికి వచ్చిన కొడుకు మరణించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి

# బొల్లారంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 13** వేములవాడ అర్బన్ మండలం బొల్లారం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ సండే సరి సౌజన్య మల్లికార్జున్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా గ్రామస్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం గ్రామ పోలీస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు భద్రతకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని ప్రజా పాలన ప్రగతిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# మండల ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి

**బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజా దివాస్** కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి మండల తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డి సైదులు ని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియజేస్తూ, సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కూసుమంచి మండల ప్రజలు, ముఖ్య ంగా రైతులు చాలా మంచి వారు, అమాయకులు అని వారు వివిధ పనులు నిమిత్తం కార్యాలయము వద్దకు వచ్చినప్పుడు హెల్ప్ డెస్క్ ద్వారా వారి సమ స్యలు కనుగొని సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ చూపాలని తహసీల్దార్ ని కోరడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారని, కావున సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, బోనస్ చెల్లించాలి అని విజ్ఞప్తి చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిట్టల వేణు, గుండా విజయ్ పాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం



**వీర్నపల్లి ఏప్రిల్ 13 ప్రజా దివాస్** ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రం సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్, పాలక వర్గం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వేసవి కాలం ముగిసే వరకు ప్రజలకు నిరంతరం చల్లని తాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఏ ఎం సి వైస్ చైర్మన్ లక్ష్మన్, ఏ ఎం సి డైరెక్టర్ చంద్ర మౌళి, మాజీ ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు భగ వంతం, సంజీవ్,పద్మయ్య,సురేష్,గోరెమియ,లావణ్య,రాజు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులకు బాలింతలకు చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించిన సర్పంచ్ భూక్య గంగిరెడ్డి



**వీర్నపల్లి ఏప్రిల్ 13 ప్రజా దివాస్** వీర్నపల్లి మండలంలోని లాల్ సింగ్ తండా అంగన్వాడి సెంటర్లో పోషణ్ పక్వాడ్లో భాగంగా ఈరోజు తల్లులకి చిరుధాన్యాల గురించి గర్భవతులకు బాలింతలకు పిల్లల తల్లులకి అందరికీ చిరుధాన్యాల గురించి అలాగే రాగి జావా గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య గంగారెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్ , వివో అధ్యక్షురాలు సూపర్వైజర్ మమత భూక్య లక్ష్మి, వార్డు మెంబర్లు భూక్య సునీత,తల్లులు కమిటీ మెంబర్స్ జి జ్యోతి, శ్రీలత,లావణ్య కవిత సరిత సరోజ ఈ తల్లులు, అంగన్వాడి టీచర్ బి నీలా ఆయమ్మ బీ కమల పాల్గొని రాగి జావా వంట కూడా తల్లులు చేయడం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే విజయరమణరావుకు సర్పంచ్ పోషల శైలజకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 13ప్రజా దివాస్** మండలంలోని మిర్జంపేట గ్రామానికి చెందిన సముద్రాల మానస, మామిడి సుజాత గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో హాస్పిటల్ లో వైద్యం చేయించుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామ సర్పంచి పోశాల శైలజ సదానందం కు చెప్పగా సదానందం వెంటనే ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయగా మానసకు 18 వేల రూపాయలు సుజాతకు 33 వేల రూపాయలు చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే విజ్జన్నకు సర్పంచి శైలజ సదానందం గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

# ముందస్తుగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు



**ముస్తాబాద్/ ఏప్రిల్ 13 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో ముందస్తు గా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ నిమ్మరాజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ముందస్తుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాచారచన పోటీలు నిర్వహించి ప్రతిభావంతులైన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# ప్రమాదాల నివారణకే 'అరైవ్ అలైవ్': ఘనంగా ప్రారంభమైన రోడ్డు భద్రత వారోత్సవాలు



**ప్రజా దివాస్ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీలక ముందడుగు వేసింది. రహదారి ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన "'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు సోమవారం ఘనంగాప్రార ంభమయ్యాయి.జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారంహనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు రక్షణఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ.. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.బాధ్యతాయుత డ్రైవింగ్: ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని, అది కేవలం జరిమానాల కోసం కాకుండా తమ ప్రాణ రక్షణ కోసం అని గుర్తించాలని సూచించారు.వారోత్సవాల లక్ష్యం: హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో వారం రోజుల పాటు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లువెల్లడించారుయువత పాత్ర: కళాశాల విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక సూత్రాలను అలవాటు చేసుకోవాలని కోరారు.హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులుఈ కార్యక్రమంలో పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు, వివిధ శాఖల సమన్వయకం ్తలు పాల్గొన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు మరియు పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.

## నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించండి - సీఐ సంజీవ్





**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజా దివాస్** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత నియమవళిలో భాగంగా కూసుమంచి మండలం కూసుమంచి,జిల్ల చెరువు,అగ్రహారం ,గ్రామాల లో సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.రోడ్డుపై మోటార్ సైకిళ్ళు నడిపించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అలాగే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని కార్లు నడిపేవాళ్ళు సీటు బెల్ట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సీఐ సంజీవ్ పలు సూచనలు చేశారు. 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా, రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, రోడ్డు భద్రత నిబంధనలు పాటించేందుకు గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు మరియు గ్రామ పెద్దలతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.రోడ్ సేఫ్టీ ముఖ్యమైన హెల్మెట్ / సీట్‌బెల్ట్ తప్పనిసరిబైక్‌పై ప్రయాణిస్తే హెల్మెట్ తప్పనిసరి గా ధరించాలికారులో సీట్‌బెల్ట్ కట్టుకోవాలిమద్యం సేవించి వాహనం నడపవద్దు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలకు ప్రధాన కారణంవేగ పరిమితి పాటించాలిఅధిక వేగ ం ప్రమాదాలకు దారి తీస్తుంది స్పీడ్ లిమిట్ బోర్డులను గమనించాలి ట్రాఫిక్ నియమాలు పాటించాలి ట్రాఫిక్ సిగ్నల్స్,సైన్ బోర్డులు తప్పక పాటించాలిరాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయ కూడదు మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దుడ్రైవింగ్ సమయం లో ఫోన్ వాడటం ప్రమాదకరంఓవర్‌లోడింగ్ నివారించాలివాహనంలో అనుమతి ంచిన వ్యక్తుల కంటే ఎక్కువ మందిని తీసుకెళ్లకూడదు.పాదచారుల జాగ్రత్తల ంజెబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్ దాటాలి రోడ్ దాటే ముందు రెండు వైపులా చ ూడాలివాహనం సరిగా మెయింటెన్ చేయాలి.బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగ్గా పనిచేస్తున్నాయో చూడాలి రాత్రి సమయంలో జాగ్రత్తలు హెడ్‌లైట్లు సరిగ్గా వాడ ాలి రిఫ్లెక్టివ్ సిగ్నల్స్ గమనించాలిఎమర్జెన్సీ నంబర్స్ తెలుసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు గ్రామ సర్పంచులు అయితగాని వెంకటర మణ, మల్లెల స్వాతి, కొండ కృష్ణవేణి, మల్లెల ఉపేందర్, ఐత గాని నాగేశ్వ రరా వు, గుండా ఉపేందర్ రెడ్డి, ఆరవపల్లి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మీ రాక కోసం మీ కుటుంబం వేచి చూస్తుంది.. హెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకోండి

**- ఎంహెచ్ నగర్‌లో ఘనంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం: ప్రతిజ్ఞ చేయించిన పోలీసులు, కార్పొరేటర్**





**ప్రజా దివాస్ వరంగల్ జిల్లా ఏప్రిల్ 13:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన 'ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా రహదారి భద్రతపై అవగాహన కల్పించే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నేడు 13వ డివిజన్ పరిధిలోని ఎంహెచ్ నగర్‌లో ఉత్సాహంగా జరిగింది.ప్రతిజ్ఞ చేయించిన అధికారులుస్థానిక కార్పొరేటర్ శ్రీ సురేష్ కుమార్ జోషి తో కలిసి ఇంతేజార్ గంజ్ ఎస్ఐలు రోహిత్, తేజా వాహనదారు లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరుతూ, వారితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:కుటుంబమే ముఖ్యం: "మీరు క్షేమంగా ఇంటికి వస్తారని మీ కుటుంబ సభ్యులు కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తుంటారు. మీ అజాగ్రత్త వారి కన్నీళ్లకు కారణం కాకూడదు" అని హితవు పలికారు.హెల్మెట్ ప్రాధాన్యత: రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు.గుంతలు పూడ్చి.. ప్రమాదాలు నివారించి..కేవలం మాటలతో సరిపెట్టకుండా, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు. రోడ్డు మార్గంలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను గుర్తించి, అందులో మొరం పోయించి చదును చేయించారు. తద్వారా వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడిగా గంగాధర యాదవ్ నియామకం..

**ప్రజా దివాస్పులివెందుల నియోజకవర్గం రిపోర్టర్ నేటి ప్రభాత సూర్య :-** హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (హెచ్ ఆర్ ఏ జె) వేముల మండల అధ్యక్షుడిగా చెల్లుబోయిన గంగాధర యాదవ్‌ను రాష్ట్ర నాయకత్వం నియమించింది. సోమవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యా యి.జాతీయ అధ్యక్షుడు నన్నం నరసింహ రావు ఆదేశాల మేరకు, కడప జిల్లా అధ్యక్షుడు ముని యాదవ్ గంగాధర యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గంగాధర యాదవ్ మాట్లాడుతూ.. మండలంలో పేదలు, బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై పోరాడతానని తెలిపారు. హక్కుల పరిరక్షణ కోసం గ్రామ స్థాయిలో పనిచేస్తానన్నా రు.ప్రభుత్వ పథకాల అమలు, భూముల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. అక్రమాలు, అవినీతి సహించబోమని స్పష్టం చేశారు.



## ప్రజా సమస్యపై తక్షణ స్పందన.. సుష్మిత గార్డెన్స్ యజమాని శ్రీనివాస్ దాతృత్వం

**పేదవాడి దాహార్తిని తీర్చిన 'వాటర్ ట్రాక్టర్'**

**రేపు వస్తుందిలే అన్న నేతలు.. ఇప్పుడే పంపిస్తా అన్న శ్రీనివాస్**

**స్థానిక ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ప్రశంసలు**



**ప్రజా దివాస్ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13**
రాజకీయ నాయకులు గెలిచిన తర్వాత "రేపు చూద్దాం.. మాపు చూద్దాం" అంటూ కాలయాపన చేయడం మనకు అలవాటే. కానీ, కళ్లముందున్న సమస్యను చూసి చలించి, తక్షణమే సాయం చేసే వారు కొందరే ఉంటారు. అటువంటి దాతృత్వాన్ని చాటుకున్నారు సుష్మిత గార్డెన్స్ యజమాని శ్రీ ఎల్. శ్రీనివాస్ గారు.అసలేం జరిగింది?స్థానిక ప్రాంతంలో పేద ప్రజలు తీవ్రమైన త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా గ్రూపుల్లో షేర్ చేయడంతో పాటు, కొందరు స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఆ నాయకులు మాత్రం "రేపు నల్లా (త్రాగునీరు) వస్తుందిలే" అని బదులిచ్చి చేతులు దులుపుకున్నారు కానీ, అప్పటికప్పుడు ప్రజల దాహార్తిని తీర్చే ప్రయత్నం చేయలేదు.శ్రీనివాస్ గారి స్పందన:ఈ సమస్య సుష్మిత గార్డెన్స్ యజమాని శ్రీనివాస్ గారి దృష్టికి వెళ్లగానే, ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా "నేను వెంటనే వాటర్ ట్రాక్టర్‌ను పంపిస్తున్నాను" అని మాటిచ్చారు. అన్నట్టుగానే నీటి ట్యాంకర్‌ను పంపి పేద ప్రజల దాహాన్ని తీర్చి పెద్ద మనసు చాటుకున్నారు.ుగింపు:"అయ్యో.. ప్రజలకు త్రాగునీరు లేదే" అన్న చిన్నపాటి మానవత్వం కూడా చూపని నాయకుల మధ్య, ఫోన్ చేయగానే స్పందించిన శ్రీనివాస్ గారు మరియు వారి కుటుంబ సభ్యులకు స్థానిక ప్రజలు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నారు. సమస్య ఏదైనా వెంటనే స్పందించే గుణం ఆయనకు ఆదర్శమని స్థానికులు కొనియాడారు.

## వృద్ధులు, వికలాంగులకు అండగా 'కావ్య ఫౌండేషన్': బండారుపల్లి రోడ్డులో ఘనంగా అన్నదానం



**ప్రజా దివాస్వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13**
ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే మిన్నైన సేవ లేదని నిరూపిస్తోంది గుడెల్లి కావ్య ఫౌండేషన్. సోమవారం జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డు ప్రాంగణంలో వికలాంగులకు మరియు వృద్ధులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం అత్యంత మానవీయంగా సాగింది. కుమార్తె జ్ఞాపకార్థం సేవా యజ్ఞంఈ సందర్భంగా గుడెల్లి కావ్య ఫౌండేషన్ చైర్మన్ గుడెల్లి కేతమ్మ – ఓదెలు దంపతులు మాట్లాడుతూ తమ కుమార్తె పేరు మీద ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ ద్వారా నిరుపేదల కు, ఆశ్రయం లేని వారికి అండగా నిలవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ముఖ్య సమాచారం: నిరంతర సేవ: ఈ అన్నదాన కార్యక్రమం కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా, ప్రతి వారం సోమవారం మరియు మంగళవారాల్లో నిర్వహించ బడుతు ందని వారు వెల్లడించారు.సద్వినియోగం: నిరుపేద వృద్ధులు, వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దాతలకు కృతజ్ఞతలునేడు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ఫౌండేషన్ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపడతామని ఓదెలు గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, ఫౌండేషన్ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ సోమ సుందర్ ని సన్మానించిన మాదిగ జాగృతి సంఘం



మిర్యాలగూడ పట్టణం మాదిగ జాగృతి సంఘం జిల్లా నాయకులు తరి ఎల్లయ్య మహారాజు ఆధ్వర్యంలో 35 వార్డు కౌన్సిలర్ దైద సోమ్ సుందర్ కీ ఘనంగా సన్మానం చేయడం జరిగింది తరి ఎల్లయ్య మహారాజ్ మాట్లాడుతూ 35 వార్డు కౌన్సిలర్గా గెలుపొందిన సోమ్ సుందర్ ప్రజలకు చేరువుగా ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే మరెన్నో రాజకీయ పదవులు రావాలని మాదిగ జాగ్రత్త సంఘం తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో సంగం జిల్లా నాయకులు తరి ఎల్లయ్య, గొల్ల స్వామి, రెమడాల వెంకటేష్, బరపటి రాజశేఖర్, అవిరేండ్ల నాగేంద్రబాబు, మరియు మాసరి కళ్యాణ్, భీమనపల్లి లక్ష్మణ్, గద్దల సైదులు, ధైద హరికృష్ణ, ఇంద్ర పల్లి శివకుమార్, ఇంజమూరి సైదులు, ప్రేమ్ కుమార్, గంధం దేవేందర్, రామ్ కుమార్, మహేష్ అరుణ్ కుమార్, వంశీ, మల్లికార్జున్, సతీష్ తదితరులు పాల్గొన్నారు